ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ]
Total No. of Questions : 26 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
[ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 102-L (NS)**

**Code No. : 102-L (NS)**

**ಶಿಕ್ಷಣ**

**EDUCATION**

# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ

# INTRODUCTION TO BASIC CONCEPTS

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

( Telugu Versions )

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**( New Syllabus )**

ದಿನಾಂಕ : 30. 06. 2015 ]
Date : 30. 06. 2015 ]

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ]
Time : 10.00 A.M. to 1.00 P.M. ]

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
[ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయాలున్నాయి. సరైన జవాబు ఎన్నుకుని జవాబు పత్రంలో రాయండి ప్రశ్నలన్నియు తప్పనిసరి : 10 × 1 = 10

1. పాఠశాల పరిపాలనలో సముదాయపు భాగస్వామ్యానికి అవకాశం కల్పించు అంశం

   (A) కేంద్రీకృత పాఠశాల పాలన
   (B) సముదాయ కార్యక్రమం
   (C) ప్రజాప్రతినిధుల ఎన్నిక
   (D) పరిణామాత్మక వికేంద్రీకరణం

2. సామాజిక ఇంటరాక్షన్ సిద్ధాంతంకు సంబంధించి గ్రహణ ప్రక్రియ యొక్క ఘటనాను క్రమం ఏదనగా

   (A) అటెన్షన్, రిటెన్షన్, మోటార్ రెస్పాన్స్, ప్రేరణ ( Motivation )
   (B) రిటెన్షన్, మోటార్ రెస్పాన్స్, అటెన్షన్, ప్రేరణ
   (C) అటెన్షన్, ప్రేరణ, రిటెన్షన్, మోటార్ రెస్పాన్స్
   (D) రిటెన్షన్, అటెన్షన్, మోటార్ రెస్పాన్స్, ప్రేరణ

3. కింది వాటిలో ఏ అంశం యొక్క ఫలితంగా కలుపుగోలు విద్య ( Inclusive education ) అను భావన ఉద్భవించింది ?

   I. విద్యార్థుల అభ్యసన గురించి భాద్యత

   II. వికలాంగుల వెపు కనికరం

   III. సామాజిక న్యాయం

   (A) I, II మరియు III		(B) I మరియు III

   (C) I మరియు II		(D) II మరియు III

4. పాఠం అభివృద్ధి దశలో అధ్యాపకుడు కింది ఏ విధానపు అంచనా / పరీక్ష చేపట్టును ?

   (A) రూపణాత్మక పరీక్ష		(B) డయాగ్నొస్టిక్ పరీక్ష

   (C) సంకలనాత్మక పరీక్ష		(D) సాధనా పరీక్ష

5. రూపణాత్మక (ఎదుగుదల) సంవత్సరాల కాలంలో, లింగపాత్రలను ప్రాథమికంగా పరిణామంగల్గించు పరిసరం ఏదనగా

   (A) రాజకీయం		(B) శైక్షణిక

   (C) కౌటుంబిక		(D) మనోవైజ్ఞానికం

6. బోధనకొరకు అభ్యసన ఇమిడియున్నది

   I. ఉపాధ్యాయత్వ నైపుణ్యాల అభివృద్ధి

   II. విషయాంశాన్ని లోతుగా అవగాహన చేసుకొనుట

   III. పాఠ్యపుస్తకాన్ని క్షుణ్ణంగా ఎరిగియుండుట

   IV. పిల్లలను అర్థంచేసుకొనుట

   (A) I, II మరియు III		(B) I మరియు II

   (C) III మరియు IV		(D) I, II మరియు IV

7. అధ్యాపకుల వృత్తిపర అభివృద్ధికై వారిని కిందివాటిలో దేనితో నిమగ్నం చేయాలంటె

   (A) గణతి (సెన్సస్) కార్యం		(B) పాఠ్య సంబంధిత వనరుల అభివృద్ధి

   (C) ఎన్నికల కార్యం		(D) తరచుగా తర్ఫీదు

8. 'విద్య అందరికీ' అనుటను నొక్కి చెప్పబడు విశాల అంశం ఏదనగా

   (A) విషయాధారిత బోధనకు మరింత ప్రాముఖ్యత

   (B) పాఠశాలలను అందంగా తీర్చడం

   (C) పోషకులు మరియు సముదాయపు నాయకుల ప్రమేయం

   (D) అతి వివేకవంతులైన పిల్లలను చేర్చుకొనుట

9. పాఠశాల మరుగు దొడ్డిని ఉపయోగించుకొనుటకు సామర్థ్యం లేక చలన వైకల్యంగల ఒక శిశువు బడికి రాకుండ నిలిచిపోయింది. ఈ సందర్భంలో శిశువు ఎదుర్కొనిన ఆటంకం
   (A) స్ట్రక్చురల్ డిసెన్ (B) భౌతికం ( Physical )
   (C) ఇంటలెక్చువల్ (D) సైకాలజి

10. కర్ణాటక రాష్ట్రంలో చాలా విస్తారంగా వివరించుకున్న విద్యా
   (A) రెసిడెన్షియల్ పాఠశాలలు (B) ఉన్నత ( High ) పాఠశాలలు
   (C) నవోదయ పాఠశాలలు (D) ప్రాథమిక పాఠశాలలు

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు అర్ధపేజీకి మించకుండ సంక్షిప్తంగా వివరించండి : $5 \times 2 = 10$

11. పరిణామాత్మక ఉపాధ్యాయత్వము యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?
12. రిజర్వేషన్ పాలసి యొక్క ఏవేని రెండు లాభాలు వివరించండి.
13. అభ్యసన యొక్క ఏవేని రెండు విశేషణములు ( Attributes ) వివరించండి.
14. ఒకే విధమైన మూస లింగ పాత్రను పాఠశాల ఏవిధంగా ఛేదించగలదు ?
15. సమవయస్కులను అంచనా చేయుట యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?
16. సర్వ శిక్షా అభియానలో నాణ్యమైన విద్యకు పొందుపరచిన ఏవేని నాలుగు అంశాలను పట్టీచేయండి.
17. యౌవన దశను ఆదర్శవంత కాలం అని ఎందుకు పరిగణింప బడును ?
18. తెలివి ఒక ప్రక్రియ అనిన Sternberg's దృష్టికి సంబంధించిన ఏవేని రెండు అంశాలను వివరించండి.

## భాగము - III

ప్రతి ప్రశ్నకు ఒక పర్యాయ ప్రశ్నగలదు, రెండింటిలో ఏదేని ఒక దానికి జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : $8 \times 5 = 40$

19. నిర్మాణాత్మక బోధనాభ్యసన కృత్యాల ఏవేని ఐదు గుణలక్షణాలను వివరించండి.

*లేదా*

క్రీడల సందర్భంలో పిల్లల సమూహ శక్తిని వివరించండి.

20. సామాజిక సందర్భంలో అభ్యసనను వివరించండి.

*లేదా*

సామాజీకరణంలో సంస్కృతి యొక్క పాత్ర ఏమిటి ? ఉదాహరణలతో వివరించండి.

21. భిన్నత్వమును తరగతిలో ఒక వనరుగా ఉపయోగించుకొనుటకు మీకిష్టమైన పాఠానికి పాఠ్యాంశ ప్రణాళిక ( Lesson plan ) తయారుచేయండి.

*లేదా*

V వ తరగతి విద్యార్థులకు మీరు 'త్రిభుజం' అను భావనను పెంపొందించాలి. ఈ అభ్యసనా అంశాన్ని ప్రవేశపెట్టుటకు మీ బోధనా అవధిలోని ప్రారంభపు 15 నిమిషాలకు శిశు-స్నేహి ప్రణాళికను తయారుచేయండి. మీ పాఠ్యాంశ ప్రణాళిక శిశు-స్నేహి ప్రణాళిక అని సమర్థించుకోండి.

22. ఉపాధ్యాయులు సామాజిక విద్యను అధ్యయనం చేయుటలోగల ప్రాముఖ్యతను చర్చించండి.

*లేదా*

విద్యార్థులను సామాజీకరణం చేయుటలో ఉపాధ్యాయుల పాత్రను చర్చించండి.

23. మీ యొక్క స్వీయ ప్రతిఫలనానికి అనుభవపూర్వక అభ్యసన సిద్ధాంతాన్ని మీరెలా ఉపయోగించుకుందురో ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

బోధనా సాధన ( Teaching practice ) మరియు ఇంటర్‌షిప్ సమయంలో, NCFTE 2009 లో పేర్కొనినట్లు ఉపాధ్యాయుని లక్షణాలను అలవరచుకొనుటకు మీకు తోడ్పడిన అనుభవాలేమిటి ?

24. మీ స్వంత అనుభవం ఆధారంగా పరిణామకారి వ్యవహారానికి జాగ్రత్తగా తయారుచేసిన ప్లానింగు యొక్క పాత్రను మూల్యాంకనంచేయండి.

*లేదా*

వ్యక్తిత్వపు వివిధ ఆయామాలలో అభివృద్ధిలో క్రీడ యొక్క పాత్రను తెల్పండి. క్రీడ యొక్క ఈ అంశాలలో మీరు దేనిని ఉపయోగించుకొందురు.

25. కొంతమంది విద్యావేత్తల ప్రకారం అతి వివేక వంతులైన ( Gifted children ) పిల్లలకు అధ్యాపకులచే నేర్చబడు అడిషనల్ ఇన్‌పుట్స్ అవసరంలేదు. ఈ అభిప్రాయం పరిమితమైనదని వాదించండి.

*లేదా*

షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల యొక్క కలుపుగోలు ( Inclusive ) విద్యపై న్యాషనల్ ఫోకస్ గ్రూప్స్ పొజిషన్ పేపర్ ( NCERT 2005 ) వారి సిఫార్సులను మీరేవిధంగా అమలుచేయుదురు.

26. విద్యార్థులు చేసే తప్పిదాలు వారి ఆలోచనను అర్థంచేసుకోడానికి ఉపాధ్యాయుడికి ఏవిధంగా ఉపయోగపడును ? మీ జవాబును ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

మీరు అధ్యాపకుడిగా పాఠశాలలో ఉన్నపుడు మీకు అనుభవమైన అభ్యసనా వేగాలేవి ( Pace ) ? తరగతిగది బోధనను అనుకూలింపచేయుట ద్వారా అభ్యసనా గమనములు లేదా వేగముల పాత్రను ఉదాహరణలతో చర్చించండి.